# ఉపాధ్యాయ దినోత్సవ సభా కార్యక్రమ నివేదిక

కార్యక్రమం పేరు – గురు పూజోత్సవ సభ
నిర్వహించిన సందర్భం – సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం
నిర్వహించిన తేది – 05-09-2017
కార్యక్రమ నిర్వాహకులు – ద్వితీయ భాషల విభాగములు మరియు జెన్నె వైష్ణవి భాషా సాహిత్య వేదిక
పాలొన్న వారు – కళాశాల విద్యార్థినులు, ఉపన్యాసక, ఉపన్యాసకేతర సభ్యులు
సభాధ్యక్షత – కళాశాల ప్రధానోపన్యాసకులు
ముఖ్య అతిథులు – రాష్ట్రప్రభుత్వ గిడుగు రామ్మూర్తి భాషా సాహిత్య విశిష్ట సేవా పురస్కార గ్రహీతలు డా॥ జూపల్లి ప్రేమ్‌చంద్, డా॥ రాధేయ, డా॥ రమేశ్ నారాయణ
కార్యక్రమ నిర్వహణోద్దేశ్యం – ఉపాధ్యాయ వృత్తి విశిష్టతను, ఆ వృత్తి ప్రత్యేకతను తెలుపడం,

కె.యస్.యన్ ప్రభుత్వ మహిళా కళాశాలలో కళాశాల ద్వితీయ భాషల విభాగములు మరియు జెన్నె వైష్ణవిభాషా సాహిత్య వేదిక సంయుక్త నిర్వహణలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానోపన్యాసకులు డా॥ పి. కళ్యాణి అధ్యక్షత వహించారు. 2017 వ సంవత్సరానికి గిడుగు రామ్మూర్తి భాషా సాహిత్య విశిష్ట సేవా పురస్కార గ్రహీతలైన డా॥ రమేశ్ నారాయణ, డా॥ జూపల్లి ప్రేమ్‌చంద్, డా॥ రాధేయ గార్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్నింటికంటే గొప్పదని, దాని గౌరవాన్ని కాపాడే విధంగా ప్రతి ఉపన్యాసకుడూ వ్యవహరించాలని అన్నారు. ముఖ్య అతిథులు ఉపాధ్యాయవృత్తి గొప్ప దనాన్ని,సమాజంలో వారికున్న విలువను, గురు, శిష్యుల సంబంధాన్ని తెలియజేశారు.డా॥ రాధేయ, డా॥ జూపల్లి. ప్రేమ్‌చంద్, డా॥ రమేశ్ నారాయణ తమ సాహిత్య ప్రస్థానాన్ని, తమ జీవితంలోని అనుభవాలను విద్యార్థినులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు సర్వేపల్లి రాధాకృష్ణజీవిత విశేషాలను గురించి,ఆయన వ్యక్తిత్వాన్ని గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. అనంతరం రాష్ట్రప్రభుత్వ పురస్కార గ్రహీతలకు కళాశాల ద్వితీయ భాషల విభాగములు మరియు జెన్నె వైష్ణవి భాషా సాహిత్య వేదిక చేతుల మీదుగా ఆత్మీయ సన్మానం జరిగింది. ఈ సందర్భంగా వారికి జ్ఞాపికలు, శాలువాలు, పుష్ప గుచ్ఛాలతో సత్కారం జరిగింది. తరువాత కళాశాల విద్యార్థినులు తమ ఉపన్యాసక మరియు ఉపన్యాసకేతర బృందానికి గురుదక్షిణగా చిన్న బహుమానాలు అందజేశారు. చివరకు వందన సమర్పణతో సభా కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపన్యాసకులు డా॥ పి. కళ్యాణి, ద్వితీయభాషల విభాగాల అధిపతులు బి. హేమమాలిని, జె. కృష్ణవేణి, డా॥ కె.కె.విశర్మ, ఇతర ఉపన్యాసక, ఉపన్యాసకేతరుల కళాశాల విద్యార్థినులు మరియు జెన్నె వైష్ణవి భాషా సాహిత్యవేదిక అధ్యక్షులు ఎ.ఎ. నాగేంద్ర. రూపకర్త డా॥ జెన్నె ఆనంద్ పాల్గొన్నారు.

**కళాశాల ప్రధానోపన్యాసకుల సంతకం**

## ఉపాధ్యాయ దినోత్సవ సభా కార్యక్రమ చిత్రమాలిక






సభా కార్యక్రమంలో పాల్గొన్న ఉపన్యాసకులు మరియు విద్యార్థినులు





సభాసదులకు అతిథులను పరిచయం చేస్తున్న ద్వితీయ భాషల విభాగాల ఉపన్యాసకులు





సత్కార గ్రహీత జూపల్లి ప్రేమ్‌చంద్ ఉపన్యాసం





సత్కార గ్రహీతలు డా॥ రాధేయ, డా॥ రమేశ్ నారాయణల ఉపన్యాసాలు





కార్యక్రమ సహ నిర్వాహకులు జెన్నె వైష్ణవి భాషా, సాహిత్య వేదిక అధ్యక్ష, రూప కర్తలు డా॥ ఎ.ఎ. నాగేంద్ర, డా॥ జెన్నె ఆనంద్ కుమార్‌ల ఉపన్యాసాలు





ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థినులకు వివరిస్తున్న కళాశాల ఉపన్యాసకులు





సర్వేపల్లి రాధాకృష్ణ జీవితాన్ని, ఆయన సమాజ సేవను గురించి విద్యార్థినుల ఉపన్యాసాలు



